నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శనివారం 7 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 7, 2023
NIZAMABAD
పేజీలు PAGES : 12



వేల్పూర్‌లో చిన్నారులకు అల్పాహారం వడ్డిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

## కమ్మని అల్పాహారం.. కడుపు నిండా భోజనం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని బడుల్లో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' ప్రారంభం
- విద్యార్థులకు అల్పాహారం అందజేసిన స్పీకర్ పోచారం, మంత్రి వేముల, ఎమ్మెల్యేలు

-లోపలి పేజీల్లో

**సీఎం కేసీఆర్** మరో మానవీయ పథకానికి శ్రీకారం చుట్టారు. బడి పిల్లలకు కడుపు నిండా భోజనం పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఉదయం వేళ కమ్మని అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించింది. ఖాళీ కడుపులతో పాఠశాలకు వచ్చే పేదింటి బిడ్డలకు శుక్రవారం బ్రేక్‌ఫాస్ట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. బాన్సువాడ జక్కల్‌దాని తండాలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, వేల్పూర్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి లాంఛనంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. మిగతా నియోజకవర్గాల్లోనూ ఎమ్మెల్యేలు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. చిన్నారులతో సరదాగా ముచ్చటిస్తూ వారితో కలిసి అల్పాహారం చేశారు.

–నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 6



ధర్పల్లిలో దవాఖానకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి, బిగాల, ఎంపీ పాటిల్, జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, వీజీగౌడ్

### మహారాష్ట్రలో గొడ్డుకారం..

# ఇక్కడ మమకారం..

- సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రతి కుటుంబానికీ మేలు
- ప్రజల్లో బలంలేని కాంగ్రెస్ పార్టీ ఫేక్ సర్వేలను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ బహిరంగ సభల్లో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు
- బిచ్కుంద, ధర్పల్లిలో 100 పడకల దవాఖానల నిర్మాణానికి శంకుస్థాపన
- ఉభయ జిల్లాల్లో 4గంటల పాటు ఆరోగ్య శాఖ మంత్రి సుడిగాలి పర్యటన

మధ్య పేజీల్లో

**డబుల్ ఇంజిన్** ప్రభుత్వాలతో పెద్దగా ప్రయోజనం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. పక్కనున్న మహారాష్ట్రలో కనీసం సూది, మందు కూడా దొరకడం లేదన్నారు. కాంగ్రెస్‌కు మరోసారి అవకాశమిస్తే ఆగమవుతామని హెచ్చరించారు. శుక్రవారం ఉమ్మడి జిల్లాలో పర్యటించిన హరీశ్‌రావు.. బిచ్కుంద, ధర్పల్లి మండల కేంద్రాల్లో 100 పడకల దవాఖాన ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. కేసీఆర్ సర్కారు సంక్షేమ పాలనను వివరిస్తూనే ప్రతిపక్షాల తీరును ఎండగట్టారు.

– నిజామాబాద్, (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ధర్పల్లి/డిచ్‌పల్లి, అక్టోబర్ 6



సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## మరోసారి ఆశీర్వదించండి

- రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తా
- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- పద్మశాలీ కల్యాణ మండప నిర్మాణ పనులకు భూమిపూజ

-8లో..

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సాలూరాలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే షకీల్

- బోధన్ ఎమ్మెల్యే షకీల్
- పట్టణంతో పాటు పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

8

## నేడు కామారెడ్డికి కేటీఆర్

- మినీ స్టేడియానికి శంకుస్థాపన
- డిగ్రీ కళాశాల మైదానంలో బహిరంగ సభ

-3లో

## కాంగ్రెస్, బీజేపీలు.. ప్రగతి నిరోధక పార్టీలు

- నా బాస్‌లు నియోజకవర్గ ప్రజలే
- ప్రాణం పోయినా ప్రజాక్షేత్రం వీడను
- అభివృద్ధిలో దూసుకెళ్తున్న ఆర్మూర్
- 'నమస్తే నవనాథపురం'లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

-8లో..



ఫైరింజన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి